

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 126 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 06, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# కులవృత్తి ఫలాల్లో.. కక్షసాధింపులు










- ఎస్సీలు అంటేనే గజ్జున పనికి పోతున్న ప్రభుత్వాలు
- ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై కన్నేసిన కుల వృద్ధులు
- 14సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ నిధులు దారిమలుతున్నాయి
- ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరచాల్సిన ప్రభుత్వాలు నిధులు లాక్కుంటున్నారు
- రాష్ట్ర బడ్జెట్లలో నిధులు కేటాయిస్తూ కాంట్రాక్టు పనుల కోసం వాడుకుంటున్నారు
- కులవృత్తులను సైతం కాలరాస్తున్నారంటే ప్రభుత్వాలకు పైత్తం పట్టినట్టుంది
- ఎస్సీ ఎస్టీ నిధులను గోల్మాల్ చేయడమే కాకుండా వృత్తులపై దాడి చేస్తున్నారు
- ఎస్సీ ఎస్టీల అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శం ఎక్కడ
- ఉన్నత అధికారుల హోదాలో కూడా కుల వివక్షత తప్పడం లేదు
- ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అవమాన పరుస్తున్న నిమ్నస్థాయి పదవులు
- ప్రభుత్వ నిధుల పంపకాల్లో నిమ్నవర్గాలపై కుట్రలు పెరుగుతూనే ఉన్నాయి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

కుల వివక్షత నిర్మూలన జరగడం ముమ్మాటికి అసాధ్యమని డాక్టర్ బరిగెల శివ అన్నారు.దానికి అగ్రవర్ణాల ఆధిపత్య అహంకార ధోరణే కారణమని అన్నారు.సుమారు వంద సంవత్సరాలుగా దేశాన్ని పట్టిపీడిస్తున్న కుల వివక్షత నిర్మూలన దేశంలోని పేదలను పేదలుగానే ధనికులను ధనికుల గానే చూడమంటున్నది తప్ప కుల వివక్షత నిర్మూలిస్తామని ఎక్కడ అవకాశం లేకుండా చేస్తుంది అన్నారు.ప్రభుత్వాలు వాళ్ల స్వార్థం పెరిగిపోతున్న కొద్దీ ఎస్సీ ఎస్టీ కులాలపై ఎస్సీ ఎస్టీ కులాల వృత్తులపై దాడులు చేస్తూనే ఉన్నారని గుర్తు చేశారు.దేశంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమాల కార్యాలయాలు ఏర్పడి 70 సంవత్సరాలు గడుస్తుండగా ఏ గ్రామంలోని చూసిన ఎస్సీ ఎస్టీ కులస్తుల జీవన విధానం ఎక్కడ మెరుగుపడిందో ప్రభుత్వాలు తెలిపాలన్నారు.దేశవ్యాప్తంగా ఉంటున్నటువంటి మా ఎస్సీ ఎస్టీ కులస్తుల లోని ఐఏఎస్, ఐపీఎస్ ఇతర ఉన్నత అధికారులు వాళ్ల వాళ్ల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టమైన జీవితాలను అనుభవించి ఉన్నత చదువులు చదువుకొని అత్యున్నత ఉద్యోగాలకు ఎంపికయ్యారని దేశంలో ఎస్సీ ఎస్టీ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులకు ఉన్న పరిజ్ఞానం నిబద్ధత నిజాయితీ ఎవరికీ లేదని కొనియాడారు.కష్టాన్ని అనుభవించి ఉద్యోగంలో చేరిన అధికారులు అనేక సందర్భాల్లో కుల నిర్మూలన కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని అలా చేయడానికి గల ప్రధాన కారణం ఆయా పదవులలో వాళ్ళు ఎదుర్కొంటున్న కుల వివక్షతే కారణమని పేర్కొన్నారు.పల్లెటూరు స్థాయిలో ఎస్సీ ఎస్టీలు ఆకలి కోసం అలమటిస్తుంటే ప్రభుత్వాలు అలాంటి పేదవాళ్లను ఆదుకోవడం కోసం రాజ్యాంగం కల్పించిన రాజకీయ


- మిగతా 2లో..

## బాసరకు మహర్దశ..

### రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ

**బాసర, జై భీమ్ న్యూస్**

దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ప్రసిద్ధి చెందిన బాసర క్షేత్రం కొత్త శోభను సంతరించుకోనుంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం పునఃనిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.225 కోట్లు కేటాయించింది. ఈ బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు.



2

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు

### శంకుస్థాపన చేసిన సీజేఐ



6

## తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్‌కు కొత్త బంధన - ఇకపై ఆ టెస్ట్ తప్పనిసరి!

6

## హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్

### 100 ఎకరాలో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక

3



## జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళులు

**హైద్రాబాద్, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జూబ్లీ హిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు, దళితుల సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని సీఎం అన్నారు. ఆయన చూపిన బాటలోనే తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, అన్ని వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# కుల "వృత్తి ఫలాల్లో" కక్ష సాధింపులు

మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్ ఫలాలను అధికార రిజర్వేషన్ ఫలాలను సంక్షేమ రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్న ఎస్సీ ఎస్టీ పెద్దలచే పేదవాళ్లకు సంక్షేమ ఫలాలు చేరువయ్యేలా చేస్తారేమోనని ఎంతగానో ఎదురు చూస్తున్నప్పటికిని పేద వాళ్ళ ఆశలన్నీ అడియాశలుగా మారిపోతున్నా యని బాధ వ్యక్తం చేశారు. ఈ సమాజంలో ఎస్సీ కులస్తులు ఎస్టీ కులస్తులు ఎదగాలంటే ఎంతో కష్టమైపోతుందని దానికి ప్రధాన కారణం ప్రభుత్వాలు, ప్రభుత్వాలతో సన్నిహితంగావుంటూ ప్రభుత్వాలను ప్రభావితం చేసేలా ప్రదర్శిస్తూ, ప్రేరేపింపజేస్తున్న ఆర్ఎస్ఎస్ సంస్థేనని స్పష్టం చేశారు. కులవృత్తులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించుకోలేకపోతే ఎస్సీ ఎస్టీల జీవితాలు మట్టి పాలవడం ఖాయమన్నారు. ఎస్సీ ఎస్టీలలో రాజకీయపరంగా ఎదిగిన నాయకులంతా ప్రభుత్వాలకు ప్రభుత్వ నాయకులకు ఊడిగం చేస్తూ సొంత ప్రజలను ప్రజల జీవన విధానాలను నాశనం చేస్తున్నారని అలాంటి కులదృష్టులను రాజకీయ పదవుల నుండి కూలదోస్తూ వాళ్లను ఎదుర్కోవడం కోసం సొంత వర్గీయులైన ఎస్సీ ఎస్టీలు సంసిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీలకు రాజకీయపరంగా సముచ్చిత స్థానం కల్పించబడితే వాళ్ల కులాల జీవన విధానం అభివృద్ధి పరచబడుతుందనే సదుద్దేశపూర్వకంగా దేశవ్యాప్తంగా రిజర్వుడు స్థానాలలో నాయకులు గెలుస్తున్నప్పటికిని ఎస్సీ ఎస్టీల జీవితాలు ఎందుకిలా అభివృద్ధి చెందకుండా నిశ్చల స్థితిలోనే ఉండిపోతున్నాయని మండిపడ్డారు. దీనికంతటికి కారణం రిజర్వేషన్ స్థానాలలో గెలుస్తున్న ఎస్సీ ఎస్టీ నాయకులంతా స్వార్థంతో అగ్రవర్ణాలకు ఊడిగం చేస్తూ సొంత వర్గాల ప్రజాసేవ అనే ఆదర్శాన్ని మర్చిపోతున్నారని అదంతా ప్రభుత్వాలు ఆర్ఎస్ఎస్ వాదులు ఎస్సీ ఎస్టీ ప్రజాప్రతినిధులపై కుల అనిణివేత భారాన్ని పెడుతున్నారని దాన్ని కూడా అర్థం చేసుకోలేని దుర్మార్గపు స్థితిలో ఎస్సీ ఎస్టీ ప్రజాప్రతినిధులు ఉంటుండడం సిగ్గుకరమన్నారు. ఇక సంక్షేమాల విషయానికి వస్తే ప్రభుత్వ అధికారిక పదవులలో కొనసాగుతున్న ఉన్నత స్థాయి ఎస్సీ ఎస్టీలు పోస్టింగులను కాపాడుకోవడానికే సమయం సరిపోతుందని తప్ప తమ వర్గీయులకు సహాయ పడదామనే ఆలోచనే కలగడం లేదన్నారు. దేశంలో ప్రతి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సంక్షేమాలను సంక్షేమ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని ప్రతి రాష్ట్రం అధికారికంగా రాష్ట్ర బడ్జెట్లలో ఇన్నేసి నిధులను కేటాయిస్తూ సంక్షేమ అభివృద్ధికి పాటుపడుతున్నామని అసెంబ్లీల సాక్షిగా ముందుకు నడుస్తూనే ఆయా రాష్ట్రాల్లో సంక్షేమాల కొరకు కేటాయించబడుతున్న నిధులను ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఇతర అభివృద్ధి పనుల సంక్షేమాల కోసం నేటికీ దారి మళ్లిస్తూనే ఉన్నారని అందువల్ల ఎస్సీ ఎస్టీ సంక్షేమాలకు కేటాయించబడుతున్న నిధులలో నిర్దిష్టమైన కుల వివక్షత కొట్టొచ్చినట్టు కనిపిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీతో కూడిన ఉచిత లోన్లను మంజూరు చేయాల్సిన ప్రభుత్వాలు వాటిని ఎప్పుడో మానివేశాయని ఉన్న నిధులనే బలవంతంగా లాక్కుంటుండగా ఉచిత లోన్లు ఎలా మంజూరు చేయగలుగుతారని ఆశించేదన్నారు. పైగా సంక్షేమాల కోసం పనిచేస్తున్న మంత్రులంతా ముఖ్యమంత్రుల జపం చేయడానికి సమయం సరిపోవడం లేదని నాయకుల తీరు పట్ల తీవ్రమైన అసహనం వ్యక్తం చేశారు. అన్ని రాష్ట్రాల్లో కనీసం కులవృత్తులు అభివృద్ధి చెందితేనైనా వాటితోనైనా కనీసం జీవనాన్ని గడుపుకునే అవకాశం లభ్యమయ్యేదని ఎస్సీ ఎస్టీ కులస్తులు ఎంతో ఆశపడినప్పటికీ కుల వృత్తుల అభివృద్ధి సాధ్యం కాదనేది ప్రభుత్వాల మొండి వైఖరి స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. ఎక్కడో ఉన్నత భావాలు కలిగిన ఎస్సీ ఎస్టీ ఐఏఎస్ ఐపీఎస్ ఉన్నతాధికారులు వాళ్ల వాళ్ల గ్రామాల్లోనే కాకుండా ఉద్యోగ ధర్మాలను నిర్వహిస్తున్న ప్రాంతాల్లో పేద బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీలకు అంతర్గతంగా సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ సహాయపడు తున్నారని అలాంటి అధికారుల సహాయాల వల్ల కొన్ని వందలాది వేలాది కుటుంబాలు జీవనం గడుపుతున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వాలు సాధించలేని సంక్షేమ అభివృద్ధిని దాతల రూపంలో సహాయం లభిస్తుందని కొంతమేరనైనా ఆనందాన్ని వ్యక్తపరచగలమన్నారు. దేశంలో ఒక్కసారిగా పెరిగిపోయిన కుల వివక్షత నిర్మూలన పై దేశవ్యాప్తంగా ప్రధాన చర్చ నడుస్తుండగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పత్రికా సమావేశంలో మాట్లాడిన మాటలు దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిపోయాయని గుర్తుకు చేశారు. అగ్రవర్ణాలైనా బ్రాహ్మణులు ఎస్సీల కులవృత్తిని లాక్కున్నారని వందేళ్లపాటుగా వాటి ఫలాలను అనుభవిస్తున్నారని పత్రిక సమావేశంలో ఘాటుగా స్పందించడం ఏదైతే ఉందో దానిని పూర్తిగా సమర్థిస్తున్నానని గుర్తు చేశారు. ఆలయాల్లో అర్చక వృత్తిని కొనసాగించే సమాన హక్కులు బ్రాహ్మణులతో పాటు ఎస్సీ ఎస్టీలకు ఉంటుందని ప్రధానంగా ఎస్సీలకైతే తప్పకుండా ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బ్రాహ్మణులకు చెందిన కులాన్ని గాని మతాన్ని గాని అగౌరవపరచాలని అవమానపరచాలని దేశంలో ఎవరికి ఉండదు కానీ వాళ్లు సంభోదిస్తున్నట్లుగా, చెప్పినట్టుగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి దేవాలయాల్లో బ్రాహ్మణ, ఎస్సీ కులస్తుల జనాభా ప్రాతిపదికన అర్చకులుగా అవకాశాలు కల్పిస్తూ కులవృత్తులను అభివృద్ధి పరచడమే కాకుండా ప్రధాన దేవాలయాలు మొదలుకొని చిన్న దేవాలయాల వరకు ఇరు వర్గాలకు చెందిన కులాల జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకొని పూజారులుగా అవకాశాలు కల్పిస్తే ఎలాంటి భేషాజాలు ఉండవు కదా అని తెలిపారు......పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడిన ఒక్క మాటకే ఇంత నొచ్చుకుంటున్నారంటే దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ జాతిని అగౌరవపరుస్తూ అవమాన పరుస్తూ నిరంతర దాడులు చేస్తున్నారని చివరకు ప్రాణాలు కూడా తీస్తున్నారని అంతెందుకు ఇదే హిందూ దేవాలయాల్లోనికి ఎస్సీలను అనుమతించేది లేదంటూ దాడులు చేస్తున్న వందలాది వేలాది సంఘటనలు సోషల్ మీడియాలో చూసి అప్పుడైనా బ్రాహ్మణులు కనులు తెరుచుకొని ఒక నిర్ధారణకు రండంటూ అంతేగాని ఒక్క ప్రాంతాన్ని అడ్డం పెట్టుకొని దేశంలో ఎస్సీ కులస్తులకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుపడతామంటే బ్రాహ్మణ జనాభా శాతం ఎంతో ఎస్సీ జనాభా శాతం ఎంతో వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు .వందేళ్లుగా మతం పేరున పూజారుల పేరున ఫలాలు అనుభవిస్తున్నది బ్రాహ్మణ వర్గాలెనని ప్రతి దేవాలయంలో దాసి చాకిరి చేస్తున్నది ఎస్సీ కులస్తులేనని ఆ మాత్రం తెలవకుండా బ్రాహ్మణులు నీతి సూత్రాలు ఎలా మాట్లాడుతారు అంటూ హెచ్చరించారు.....ఎస్సీ కులస్తులమైన మేము ఎన్ని దాడులనైనా ఎదుర్కోగలం వాటిని తట్టుకొని నిలబడగలం కానీ అవే దాడులు బ్రాహ్మణ వర్గాలపై జరిగితే కనీసమైనా తట్టుకోలేరని చివరకు రానున్న కాలంలోనైనా ప్రతి దాడులను ఎదుర్కోవాల్సిన సమయాల్లో వాళ్ళ గోచీనైనా వూడిపోకుండా దండిగా కట్టుకోండి సరిపోద్దంటూ ఎద్దేవవ చేశారు. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వాలు సంక్షేమ ఫలాలను అందివ్వకుండా అడ్డుపడుతుండగా బ్రాహ్మణ వర్గాలు మతాలను విచ్ఛిన్నం చేసి రాజకీయ రూపంలో న్యాయస్థానాల రూపంలో ఎస్సీ ఎస్టీలను ప్రధానంగా ఎస్సీలను తీవ్రమైన అణిచివేతకు గురి చేస్తున్నారని హెచ్చరిస్తూ. చివరకు సర్వోన్నత న్యాయస్థానం ప్రభావాన్ని ప్రయోగించగలుగుతున్నారంటే ఎస్సీల మనోధైర్యం ఎస్సీల మనోభావాలు ఎస్సీల ఆత్మగౌరవంశీల గొప్పతనం ఎస్సీల ఆత్మగౌరవ పోరాటంలో ఎదుర్కొనే దాడుల ప్రభావం ఎంతటి బలమైనదై ఉంటుందో ప్రభుత్వాలు ప్రభుత్వాలు ప్రభావితం చేసే వర్గాలన్నీ సిగ్గుతో బుద్ధి తెచ్చుకొనడం హెచ్చరించారు. సిగ్గుమాలిన విషయం ఏమిటంటే ప్రజలను పాలించాల్సిన ప్రభుత్వాలు ప్రజలతో గెలవలేక న్యాయస్థానాలను ఉసిగొల్పే స్థాయికి దిగజారిపోయాయని అవహేళన చేశారు. కులవృత్తి ఫలాల్లో స్వయం శక్తితో అభివృద్ధి చెందగలమని అట్లైనా మా ఆత్మగౌరవాన్ని మేము బలపరచుకోగలమని తెలియజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రూ.2.80 లక్షల విలువైన పీడీఎస్ బియ్యం పట్టివేత

### పెట్రోలింగ్‌లో పోలీసులకు చిక్కిన 140 క్వింటాళ్ల బియ్యం





**హన్మకొండ/కేయూ, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండలో పోలీసులు నిర్వహించిన రాత్రి పెట్రోలింగ్ సమయంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ ఘటన కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏప్రిల్ 4న రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఎస్సై ఎ. కళ్యాణ్ కుమార్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేశారు. అతడి వద్ద ఉన్న బియ్యం సంచులపై వివరాలు అడగగా సరైన సమాధానం ఇవ్వలేకపోయాడు. తదుపరి తనిఖీలో మొత్తం 280 బస్తాలలో సుమారు 140 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.2,80,000గా అంచనా వేశారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితుడిని నేరేడుచర్లకు చెందిన తూర్పాటి తిరుపతి (27), ప్రస్తుతం ముల్కనూర్ నివాసిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## మంత్రి ఇలాకాలో దాహార్తి 32 కుటుంబాల కోసం 'అపర భగీరథుడిలా' కాకులమర్రి లక్ష్మణ్ బాబు!

**కొండాయి ఏప్రిల్ 05: జైభీమ్ న్యూస్**



కొండాయి కొత్తూరు మండలం ఏటూరునాగారం పదవిలో ఉన్నవారు ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తే.. పదవి లేని నాయకుడు ప్రజల కష్టాన్ని చూసి చలించి తన సొంత నిధులతో అండగా నిలిచారు. 2026 వేసవి ముంచుకొస్తున్న వేళ, కొండాయి కొత్తూరులోని 32 కుటుంబాల తాగునీటి కష్టాలను తీర్చి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తన ఉదారతను చాటుకున్నారు. అధికారంలో ఉండి కూడా చేయలేని గతంలో ఎమ్మెల్యే ఇప్పుడు మంత్రి సీతక్క గారు ఈ ప్రాంతం సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సీతక్క నియోజకవర్గం. ఒక మంత్రిగా, అధికారంలో ఉండి అన్ని వనరులు కలిగి ఉన్నా. కనీసం ఒక బోరు వేయించి ఈ 32 కుటుంబాల దాహార్తిని తీర్చలేకపోయారు. ప్రజల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ఉన్నా, ఆమె వైపు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్న వారు మమ్మల్ని పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చూసి చలించి.. వెనుకాడకుండా సాయం లక్ష్మణ్ బాబు గారు గొప్పలు చెప్పుకునే వ్యక్తి కాదు. అధికారుల సంతకాల కోసం, ప్రభుత్వ నిధుల మంజూరు కోసం వేచి చూస్తూ కాలక్షేపం చేయకుండా ప్రజల కష్టాన్ని కళ్లారా చూసి చలించిపోయారు. వెంటనే తన సొంత డబ్బులతో బోరు బావిని తవ్వించారు. ఏ అధికారి కోసం ఆగకుండా వెంటనే మోటార్‌ను కూడా అమర్చి, గ్రామస్తుల తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చారు. ప్రజల సాక్షిగా వేటింగ్ న్యూస్ ప్రతినిధి కథనంనేడు ఆ 32 కుటుంబాల వారు నీళ్లు పట్టుకుంటున్న ప్రతిసారీ లక్ష్మణ్ బాబును మనసారా దీవిస్తున్నారు. మంత్రి సీతక్క మాకు చేయలేకపోయినా, లక్ష్మణ్ బాబు మా కష్టాన్ని చూసి తట్టుకోలేక సొంత ఖర్చుతో ఆదుకున్నారు. ఆయనకు వేల వేల వందనాలు" అంటూ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ మార్పుకు, ప్రజల ఆనందానికి వేటింగ్ న్యూస్ ప్రతినిధి అక్షర రూపం ఇస్తూ రాస్తున్న సాక్ష్యం ఇది.

## బాసరకు మహర్దశ..

**బాసర, జై భీమ్ న్యూస్**

దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ప్రసిద్ధి చెందిన బాసర క్షేత్రం కొత్త శోభను సంతరించుకోనుంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం పునఃనిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.225 కోట్లు కేటాయించింది. ఈ బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు భూమి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకత్వంలో, ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు. వేదవ్యాస మహర్షి స్వయంగా ఇసుకతో సరస్వతి, లక్ష్మి, కాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్ఠించారని స్థలపురాణం చెబుతోంది. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న ఆలయ అభివృద్ధి పనులను అత్యంత శ్రద్ధతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునఃనిర్మాణ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు ముందు అధికారులు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల ఆశీస్సులు, అనుమతులు తీసుకున్నారు. గర్భాలయం, రాజగోపురం, మాడ వీధులు, కోనేరు వంటి నిర్మాణాలపై వారి సూచనలను స్వీకరించి, వాటికి అనుగుణంగా ప్రణాళికను ఖరారు చేశారు. సంప్రదాయాలకు, భక్తుల విశ్వాసాలకు ఎలాంటి భంగం కలగకుండా పనులు జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏటా లక్షలాది మంది చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగే ఈ క్షేత్రానికి భక్తుల రద్దీ పెరుగుతోంది. ప్రస్తుత ఆలయం ఇరుకుగా ఉండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలయాన్ని భారీగా విస్తరించనున్నారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయ ప్రాంగణాన్ని ఏకంగా 62 వేల చదరపు అడుగులకు పెంచనున్నారు. అంటే ఆలయం మూడు రెట్లు విశాలం కానుంది. ఇందులో భాగంగా 2 వేల చదరపు అడుగుల గర్భాలయం, అర్ధమండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరిస్తారు. పునఃనిర్మాణంలో భాగంగా ఆలయంలోని ప్రతి నిర్మాణం శాశ్వతంగా ఉండేలా శిలలతో చేపట్టనున్నారు.

## భవిష్యత్ తరాలకు బాబూ జగ్జీవన్ రామ్ వారసత్వం స్ఫూర్తి: కేయూ వీసీ






**వరంగల్, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

భారత రత్న బాబూ జగ్జీవన్ రామ్ ఆలోచనలు, వారసత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్సీ/ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో శనివారం సెనేట్ హాల్‌లో నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల్లో వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఆయన జీవితం, సిద్ధాంతాలు యువతకు ఆదర్శమని, విద్యార్థులు వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఎన్ఐటీ వరంగల్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ డి. కాశీనాథ్ మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి సేవ చేసే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని డా. ఎ. రాజు, డైరెక్టర్, ఎస్సీ,ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో దళిత సమస్యలపై పోరాడాలి: మంద సంపత్



**హన్మకొండ, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రాంనగర్‌లోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ, అట్టడుగు వర్గంలో జన్మించిన జగ్జీవన్ రామ్ చిన్ననాటి నుంచే ఎన్నో అవమానాలను ఎదుర్కొని, ఉన్నత చదువులు పూర్తి చేసి 50 సంవత్సరాల పాటు ప్రజా ప్రతినిధిగా సేవలందించారని గుర్తుచేశారు. కేంద్ర కేబినెట్‌లో కార్మిక, కమ్యూనికేషన్, రైల్వే, రక్షణ శాఖల మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించి దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని అన్నారు. దళితుల సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించి అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో దళితుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దళిత బంధు స్థానంలో ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 2026-27 బడ్జెట్‌లో దళితులకు కోతలు విధించడం, కుల దురహంకార హత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కులాంతర వివాహితులకు రక్షణ కల్పించే చట్టం తీసుకురావాలని, ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. ప్రతి దళిత కుటుంబానికి ఇల్లు కల్పించడం, రుణ సదుపాయాలు అందించడం, స్మశాన వాటికల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమాజంలో కుల వివక్షను పూర్తిగా నిర్మూలించి సమసమాజం స్థాపన చేయడమే జగ్జీవన్ రామ్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, కన్వీనర్ ఇస్లావత్ రవీందర్, నాయకులు రేనుకుంట్ల చందర్, ఆలకుంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు

**ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో**

**ఏటూరునాగారం ఏప్రిల్ 05: జైభీమ్ న్యూస్**

ఏటూరునాగారం పట్టణంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ మాట్లాడుతూ భారతదేశంలో మొదటి తరం నాయకులలో బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు బీహార్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వాన్ని సుదీర్ఘంగా 40 సంవత్సరాల కాలం పాటు కార్మిక శాఖ మంత్రిగా ఇతర శాఖల పట్ల పనిచేసినటువంటి అనుభవం దళితుల ఆత్మగౌరంలో కార్మికుల చట్టాలపై పూర్తి అవగాహనతో పార్లమెంటు సాక్షిగా చట్టాలను చేస్తూ దేశంగా గర్వించే ఉన్నత పదవుల్లోనైనా ఈ దేశ ఉపప్రధాన మంత్రిగా అనేక సేవలు అందించి నవభారత నిర్మాణంలో తన వంతు పాత్ర పోషిస్తూ దళితుల పట్ల అణగారిన వర్గాల వివక్షత గురవుతున్న తరుణంలో వారికోసం నిరంతరం అంటరానితనాన్ని నిర్మూలిస్తూ ముందుకు సాగిన మహానేత అని వారు ఈ సందర్భంగా మాట్లాడారు ప్రధానంగా సమాజ హితం కోసం అందులో పీడత ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశ అత్యున్నతమైన అవార్డు భారతరత్న ఇచ్చి సత్కరించాలని ప్రజా సంఘాల వారు భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం ములుగు జిల్లా ఇన్చార్జి వాసంపల్లి సాంబశివరావు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లంజపల్లి నర్సయ్య మాదిగ మాదిగ జాగృతి మండల ఇన్చార్జి కర్నె రమేష్ గీకూరు భాగ్యమ్మ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎంపల్లి జాషువా మాదిగ పద్మశాలి సంఘం నాయకులు సంగెం గోపి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేపాక శ్రీరాములు వావిలాల రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




# కాకులమర్రి లక్ష్మణ్ బాబును విమర్శించే అర్హత ఇర్సవడ్ల వెంకన్నకు లేదు

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ**

**మంగపేట ఏప్రిల్ 05:జైభీమ్ న్యూస్**

ఆదివాసి బిడ్డను పరామర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారు మేడారంలో ఏ అవినీతి జరగకపోతే బేషారత్తుగా సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేయాలని తాటి కృష్ణ డిమాండ్ చేశారు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. మేడారం ఆదివాసి బిడ్డ పూజారి రానా రమేష్ కుమారుడు యావన్ కాలు తీసివేయగా ఆ బాలుడిని పరామర్శించడం తప్ప బిఆర్ఎస్ పార్టీ బాలుడు విషయంలో రాజకీయం చేస్తుంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించడం ఎంతవరకు సమంజసం సంఘటన జరిగి ఎన్ని రోజులైనా కూడా ఎందుకు ఆ బాలుడిని మంత్రి సీతక్క పరామర్శించలేదు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు పరామర్శించి ఆ కుటుంబానికి న్యాయం చేసామని ఎందుకు చెప్పుకోలేదో సూటిగా తాటి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని విమర్శించారు మా జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు బాలుడు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు రానా రమేష్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన వ్యక్తి అని తెలిసినా కూడా బాలుడు యొక్క పరిస్థితిని తెలుసుకొని చెల్లించిపోయి పరామర్శించడానికి వెళ్ళాడు తప్ప రాజకీయం చేయడానికి కాదన్న సంగతి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలి రానా రమేష్ కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని చెప్తున్నా కాంగ్రెస్ నాయకుల్లారా జీవో కాపీ చూయించగలుగుతారా మీరు ఆ కుటుంబానికి న్యాయం జరగాలన్నదే మా బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం తప్ప రాజకీయం చేయాల్సిన అవసరం మాకు లేదు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ బాబు గురించి తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం కడుపుకొని సీతక్క దగ్గర హీరోలు కావాలని చూస్తున్నారు కానీ లక్ష్మణ్ బాబు విమర్శిస్తే గొప్పోళ్ళ అనుకోవటం వాళ్ళ పగటి కల మాత్రమే ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇరుస వడ్ల వెంకన్న పేరుతో వాట్సాప్ లలో అబద్ధపు ప్రచారం చేస్తున్నాడు కేటీఆర్ మేడారానికి ఎప్పుడు వచ్చాడు ఎప్పుడు 10,000 మందికి భోజనం చేయడం అని చెప్తే 2000 మందికే లక్ష్మణ్ బాబు చేశాడు దాన్లో డబ్బులు మిగిలించుకున్నాడని అసత్యపు ఆరోపణలను చేస్తున్న ఇరసవడ్ల వెంకన్న దాన్ని నువ్వు నిరూపించగలుగుతావా లేకుంటే ప్రజలు నిన్ను తరిమి కొట్టే రోజులు వస్తాయని గుర్తుంచుకో తస్మాత్ జాగ్రత్త అని తాటి కృష్ణ హెచ్చరించారు. వెంకన్న నీ అర్హత నీవేంటో నీవు చేసే పనులు చేస్తున్నావో ఏటూరునాగారం ప్రజలందరికీ తెలుసు లక్ష్మణ్ బాబుని విమర్శించే స్థాయి నీది కాదు అదే లక్ష్మణ్ బాబు దగ్గర ఎన్నోసార్లు సహాయాన్ని తీసుకున్న వ్యక్తివి నీవు కాదా ఒకసారి నీ గుండెల మీద చేయి వేసుకొని ఆలోచన చేయి ఎన్నోసార్లు ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు అనే సంగతి మరిచిపోయి తల పొగరు గర్వంతో మాట్లాడుతున్నావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే నీకు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందనే సంగతి గుర్తుంచుకో కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈ నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలతో ఆదివాసి ప్రజలతో కలగలసి ఉంటూ అనేక సత్సంబంధాలు ఉన్నాయి ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు



వచ్చి ప్రజల అవసరాలను తీర్చిన ఒక గొప్ప వ్యక్తిగా చూస్తారే తప్ప అవినీతిపరుడు అని ఎవరు అనరు నీది నాలుక తాటి మట్టనా వెంకన్న కాకులమర్రి లక్ష్మణ్ బాబు అవినీతిపరుడు అనడానికి నీకు మనసు ఎలా వచ్చింది అదే లక్ష్మణ్ బాబు దగ్గర ఎన్నో సందర్భాల్లో ఆర్థిక సాయం పొందినది నిజం కాదా ఏటూరునాగారం ప్రజలందరికీ అది తెలిసిన విషయమే గుర్తుంచుకో ఇరుస వడ్లవెంకన్న తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు అని తాటి కృష్ణ హెచ్చరించారు లక్ష్మణ్ బాబు తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం చేయకుండా వెళ్లే వాళ్ళు ఎవ్వరూ ఉండరనే సంగతి గుర్తుంచుకో కాంగ్రెస్ పార్టీ నాయకుడా వెంకన్న. కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రతి ఒక్కరికి అన్నం పెట్టాలనే ఆలోచన వాళ్ళకి ఉంటది తప్ప ఆ అన్నం మీద సంపాదించుకోవాలని ఆలోచన ఉండదు. కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఇంటిలో అనేక సందర్భంలో నువ్వు కూడా అన్నం తిన్నావనే సంగతి గుర్తుంచుకో అయినా నువ్వు విశ్వాసం లేని వాడివి మరొక్కసారి కాకులమర్రి లక్ష్మణ్ బాబు గురించి తప్పుడు ప్రచారం చేస్తే సహించే లేదు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కాకులమర్రి లక్ష్మణ్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి లేకుంటే ఏటూరునాగారం ప్రజలు నిన్ను వదిలిపెట్టరని సంగతి గుర్తుంచుకో.వీలైతే ప్రజలకు సేవ చేయండి కానీ చౌకబారు విమర్శలు చేయకండి. బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు తాటి కృష్ణ

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం






**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**


**హన్మకొండ, 05 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేసేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళితుల సమస్యలపై పార్లమెంట్‌లో నిరంతరం గళమెత్తి, సుమారు 34 సంవత్సరాలపాటు ఉప ప్రధానిగా, కేబినెట్ మంత్రిగా సేవలందించిన మహానేత అని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రూపొందించిన 2025--26 వార్షిక ఎస్సీ ప్రణాళికను ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమారి లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు. హనుమకొండలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠ కోసం భూమిపూజ చేయడం సంతోషకరమని, వచ్చే ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతిని మరింత ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు కార్పొరేట్ విద్యా సంస్థల విద్యార్థుల మధ్య ఉన్న అసమానతలను తొలగించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. దళిత, ప్రజా సంఘాల నాయకులు ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల పరిస్థితులను పరిశీలించి మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరాదని హెచ్చరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ చేయడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమించి ఉప ప్రధానిగా ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దాదాపు 30 సంవత్సరాలపాటు పార్లమెంట్ సభ్యునిగా, రక్షణ, వ్యవసాయ శాఖల మంత్రిగా దేశానికి విశిష్ట సేవలందించినట్లు గుర్తుచేశారు. దళితుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఎస్సీ వెల్ఫేర్ డీడీ నిర్మల, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కొంగర జగన్మోహన్, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లు వారసత్వానికి పునర్వైభవం

**వెయ్యిస్తంభాల గుడి అభివృద్ధికి కేంద్రం భారీ నిధులు**



**హన్మకొండ, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

చారిత్రక వరంగల్ మహానగరానికి ప్రతీకగా నిలిచిన వెయ్యిస్తంభాల గుడి (రుద్రేశ్వరాలయం) పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం మరోసారి భారీ నిధులు మంజూరు చేసింది. కాకతీయుల అద్భుత శిల్పకళను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో కేంద్ర పురావస్తు శాఖ (ఏఎస్ఐ) ద్వారా ఈ నిధులు కేటాయించబడ్డాయి. గత రెండు దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న పునరుద్ధరణ పనులను పూర్తిచేయడానికి కేంద్రం తాజా విడతగా రూ.14.44 కోట్లు, అలాగే కామేశ్వరాలయ పునర్నిర్మాణానికి రూ.6.86 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో కేటాయించిన సుమారు రూ.17 కోట్లతో కళ్యాణ మండపం పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడిన విషయం తెలిసిందే. అనంతరం మిగిలిన పనులపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, ఇటీవల హనుమకొండ పర్యటనలో ఆలయ అభివృద్ధి అంశాలను సమీక్షించి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఓరుగల్లు వారసత్వ పరిరక్షణకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తాజా నిధులతో 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుందని ఆమె తెలిపారు. కాకతీయుల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే దిశగా ఈ అభివృద్ధి పనులు కీలకమవుతాయని, చారిత్రక కట్టడాల పునరుద్ధరణతో వరంగల్ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# భక్తుల డబ్బు ఎక్కడికి? ఈశ్వర స్వామి ఆలయంలో రాజగోపుర నిర్మాణం సందేహంలో

**రాజగోపురంపై అనుమానాలు - ఈవో సమాధానం కోరుతూ భక్తుల ప్రశ్నలు**

**వరంగల్, 5 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**



ఈశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టాల్సిన రాజగోపుర నిర్మాణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ అభివృద్ధిపై ఆసక్తి కలిగిన భక్తులు, స్థానికులు ఈ అంశంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని దేవస్థానం అధికారులను కోరుతున్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ప్రభుత్వం రాజగోపుర నిర్మాణానికి ఎంత మొత్తం నిధులు కేటాయించిందన్నది ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఆ నిధులు ఎప్పుడు మంజూరయ్యాయి? ఇప్పటివరకు ఎంత మొత్తం విడుదలైంది? అనే అంశాలపై అధికారిక సమాచారం అందుబాటులో లేకపోవడం గమనార్హం. రాష్ట్రంలో ఇతర ఆలయాలకు కోట్లు విలువైన నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో, ఈశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన నిధుల వివరాలను కూడా వెల్లడించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇక రాజగోపుర నిర్మాణం ఎప్పుడు ప్రారంభమవుతుందన్న విషయంపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. భూమి పూజ, టెండర్ ప్రక్రియలు పూర్తయ్యాయా లేదా అన్నదానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం పనులు ఏ దశలో ఉన్నాయో అధికారికంగా వెల్లడించాలని ఈవోను కోరుతున్నారు. ఇదిలా ఉండగా, రాజగోపుర నిర్మాణానికి కేటాయించిన నిధులను వేరే పనులకు మళ్లించే ప్రయత్నం జరుగుతోందనే ఆరోపణలు పరిస్థితిని మరింత వివాదాస్పదంగా మారుస్తున్నాయి. ట్రస్ట్ బోర్డు సభ్యులు, ధర్మకర్తలు కలిసి ఆ నిధులను సుబ్రహ్మణ్యేశ్వర ఉప ఆలయ నిర్మాణానికి వినియోగించాలనే తీర్మానం చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై ఆలయ వర్గాలు మౌనం పాటించడం అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో దేవస్థానం ఈఓ స్పష్టమైన వివరణ ఇవ్వాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. రాజగోపుర నిర్మాణ నిధులు ఇతర పనులకు మళ్లించబడుతున్నాయా? అలాంటి నిర్ణయం తీసుకున్నట్లయితే దాని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం కోరుతున్నారు. మొత్తానికి, ఈశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో పారదర్శకత అత్యవసరమని, ప్రభుత్వ నిధుల వినియోగంపై పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేయాలని భక్తులు కోరుతున్నారు.

# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్

**100 ఎకరాల్లో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సు డిపో, 15 ఎకరాల విస్తీర్ణంలో ఈవీ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ బృహత్ ప్రణాళిక పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే హైదరాబాద్ శివారు ప్రాంతం నుంచి నగర రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# హనుమకొండలో 'హ్యాపీ సండే' కార్యక్రమం





## యోగాతో ఆరోగ్య చైతన్యం పెంపు

**హన్మకొండ, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్‌లో ఉన్న నెరేళ్ల వేణుమాధవ ఆడిటోరియంలో 'హ్యాపీ సండే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరై యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన కలెక్టర్, రోజువారీ జీవితంలో యోగా సాధన ఎంతో అవసరమని పేర్కొన్నారు. యోగా ద్వారా శారీరకంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపించి యోగా వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ సిహెచ్‌ఓ రాజిరెడ్డి, ఉప కమిషనర్ సమ్మయ్య, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గోపాల్ రెడ్డి, కంది శ్రీనివాస రెడ్డి, యోగా గురువు హనుమంతు, వాకర్స్, సైకిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి: కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లాలో ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహించనున్న ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆదివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 6న ఫుడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు, "ఈట్ రైట్ వాక్" నిర్వహించనున్నారు. ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ, 8న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. 9న ఎయిడ్స్ అవగాహన కోసం "రెడ్ రన్ వాక్", 10న హోమియోపతి, ఆయుష్ డే సందర్భంగా యోగా ప్రదర్శన, 11న డ్రగ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్, డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ చంద్రశేఖర్, డీఎస్పీ, డీపీఓ వెంకయ్య, డీఆర్‌డీఓ శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లూపింక్ యాప్ పేరుతో మోసం - ముగ్గురు అరెస్ట్




**హన్మకొండ, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

లూపింక్ యాప్ పేరుతో ప్రజలను మోసం చేస్తూ డబ్బులు దోచుకున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులకు ఈ మోసం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం, 2025 సంవత్సరం నుంచి లూపింక్ యాప్ ద్వారా పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. మొదట చిన్న మొత్తాల్లో లాభాలు చూపించి, తరువాత పెద్ద మొత్తాల్లో పెట్టుబడులు పెట్టించుకొని మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. వారి వద్ద నుంచి పలు ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రజలు ఇలాంటి యాప్‌లకు ఆకర్షితులై పెట్టుబడులు పెట్టే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారిక అనుమతులు ఉన్నాయో లేదో పరిశీలించాలని పోలీసులు సూచించారు. త్వరగా లాభాలు వస్తాయని చెప్పే స్కీమ్‌లను నమ్మకూడదని హెచ్చరించారు.

## డీసీసీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**హన్మకొండ, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**




భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, దేశ నిర్మాణంలో జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ స్టేట్ సీనియర్ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ పేరుమాండ్ల రామకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, పీసీసీ అబ్జర్వర్‌లు పులి అనిల్, పులి ప్రియాంక పాల్గొన్నారు. అదనంగా మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ నాయకులు జాఫర్, సురేందర్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు, పరకాల నియోజకవర్గానికి చెందిన నాయకులు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిర్సపల్లి డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా హుజరాబాద్‌లో దీక్ష శిబిరం : చెల్పూర్ సర్పంచ్ మద్దతు



**హుజరాబాద్, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

సిర్సపల్లి గ్రామ పరిసరాలలో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా హుజరాబాద్ నడిబొడ్డున కొనసాగుతున్న దీక్ష శిబిరానికి చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా చెల్పూర్ గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం కాపీని కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే, చెల్పూర్ గ్రామ ప్రజల తరపున పెద్ద ఎత్తున దీక్షా శిబిరంలో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తామని ఆయన తెలిపారు. డంప్ యార్డ్ నిర్మాణం జరిగితే పరిసర ప్రాంతాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, దాదాపు 25 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలు స్మశాన వాటికల్లా మారే ప్రమాదం ఉందని ప్రజలకు వివరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం డంప్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని సరైన నిర్ణయం తీసుకోవాలని సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు కోరారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**హైద్రాబాద్, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల ఆశాజ్యోతి, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చేసిన సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన జీవితాంతం కృషి చేశారని, కేంద్ర మంత్రిగా పలు శాఖల్లో సేవలందిస్తూ దేశ అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డారని తెలిపారు. అలాగే, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ రావు తదితరులు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌తో బాధితుల వద్దకే పోలీసులు

### మహబూబాబాద్ జిల్లాలో 35 కేసులు నమోదు



**మహబూబాబాద్, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

బాధితులకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా పోలీసులు అమలు చేస్తున్న "ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్" విధానం ఫలితాలు ఇస్తోంది. ఈ విధానం ద్వారా పోలీసులు నేరుగా బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదులు నమోదు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ వెల్లడించిన వివరాల ప్రకారం, జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 35 ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఈ విధానం వల్ల పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్న బాధితులకు పెద్ద ఎత్తున సహాయం అందుతోందని తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి లేదా బాధితుని నివాసానికి వెళ్లి ఫిర్యాదు నమోదు చేయడం ఈ విధానం ప్రత్యేకతగా నిలుస్తోంది. దీంతో సమయం ఆదా కావడంతో పాటు, నేరాలపై తక్షణ చర్యలు తీసుకునే అవకాశం కలుగుతోందని ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, లైంగిక నేరాలు (పొక్సో, అత్యాచారం), ఎస్సీ/ఎస్టీ అఘాయిత్యాలు, ఆస్తి సంబంధిత నేరాలు, వృద్ధులపై నేరాలు, డౌరీ, బాల్య వివాహాలు, ర్యాగింగ్ వంటి ప్రత్యేక చట్టాల కింద కేసులు ఈ సేవలో నమోదు చేస్తున్నారు. అలాగే స్టేషన్‌కు రాలేని పరిస్థితుల్లో ఉన్న ఇతర బాధితుల కేసులను కూడా నమోదు చేస్తున్నారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, దూర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా మారిందని ఎస్పీ తెలిపారు. బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయని అన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీస్ శాఖ లక్ష్యమని, ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి ఈ సేవను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ పిలుపునిచ్చారు.

## బెల్లంకొండ శ్రీనివాస్-కావ్యారెడ్డి నిశ్చితార్థం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఓ ఇంటివాడు కాబోతున్నాడు. తన ప్రేయసి కావ్యారెడ్డితో ఆయన నిశ్చితార్థం ఏప్రిల్ 5న హైదరాబాద్‌లో వైభవంగా జరిగింది. కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలో శ్రీనివాస్, కావ్య ఉంగరాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హైదరాబాద్ శివార్లలోని ఒక ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లో ఈ నిశ్చితార్థ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్, తల్లి పద్మ, సోదరుడు గణేశ్ బాబు పాల్గొన్నారు. గత మార్చి నెలలోనే వీరి రోకా వేడుక జరగ్గా, అది కేవలం కుటుంబ ప్రకటన మాత్రమేనని, అసలైన వేడుకలు ముందున్నాయని అప్పట్లో శ్రీనివాస్ స్పష్టం చేశారు. చెప్పినట్టుగానే ఇప్పుడు అధికారికంగా నిశ్చితార్థం చేసుకున్నారు. కావ్యారెడ్డి సినీ పరిశ్రమకు చెందినవారు కాదు. ఆమె హైదరాబాద్‌కు చెందిన అమ్మాయి అని సమాచారం. వీరి వివాహం ఈ నెల 29 లేదా 30న తిరుమల శ్రీవారి సన్నిధిలో జరగనున్నట్లు తెలుస్తోంది.

# డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి

**యం ఎస్ పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో**

**పస్రా ఏప్రిల్ 05: జైభీమ్ న్యూస్**

ఈ రోజు ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం పస్రాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పస్రా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి భూక్య సుమలత యం ఎస్ పి జాతీయ నేత ఇరుగుపైడి మాదిగ హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ సమతావాదీ, భారతదేశ మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహాయోధున్ని స్మరిస్తూ దేశ ప్రజలందరికీ ఎమ్మార్పియస్ పక్షాన జయంతి శుభాకాంక్షలు. దేశ స్వాతంత్ర్యం కోసం,సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరుగని సమరం సాగించి అర్ధ శతాబ్దం పాటు పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న రాజకీయ దూరందరుడు, ఓటమి ఎరుగని ధీరుడు డా. బాబు జగ్జీవన్ రామ్ నెహ్రూ కేబినెట్లోనే బెబి మినిస్టర్, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు, 30 ఏండ్ల కేబినెట్ మినిస్టర్ అనేక సంస్కరణలకు, విప్లవాత్మక మార్పులకు, యుద్ధ మెలుకువలకు కేంద్రబిందువు, అట్టడుగు కులం అయినటువంటి మాదిగ జాతిలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ చాణిక్యుడు, సామాజిక న్యాయ స్వాప్నికుడు మన బాబుజీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఇప్పటికీ భారతరత్న ప్రకటించకపోవడం తీవ్ర అన్యాయం. జగ్జీవన్ రామ్ సేవలను, ఆయన చరిత్రను, ఆయన కీర్తికి గౌరవం ఇవ్వకపోవడం దేశ కుల ఆదిపత్యానికి నిదర్శనమే మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పక్షాన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు తక్షణమే భారతరత్న ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో యం యస్ పి జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ ఈ కార్యక్రమంలో మచ్చాపూర్ సర్పంచి జంపాల ప్రభాకర్ బీసీ సంఘ జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పురుగుజు వెంకన్న యం ఎస్ ప్ ములుగు జిల్లా అధ్యక్షులు పేరాల బలరాం మాదిగ మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు ఎల్పీ రామ్ మాదిగ యం ఎస్ పి గోవిందరావుపేట మండల అధ్యక్షులు పసుల భద్రయ్య



బిఆర్ఎస్ పార్టీ పసర గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వెంకటరెడ్డి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ ఎమ్మెస్ఎఫ్ ములుగు జిల్లా నాయకులు బొచ్చు అరవింద్ మాదిగ ఎమ్మార్పీఎస్ పస్రా గ్రామ కమిటీ అధ్యక్షులు సుంచు యాకోబు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల,నాయకులు వేల్పుల సాంబయ్య మాదిగ మంద పెల్లి నవీన్ మాదిగ భరత్ మాదిగ తొగరి నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు సామాజిక ఉద్యమాభి వందనాలతో పసుల భద్రయ్య మాదిగ యం ఎస్ పి మండల అధ్యక్షులు.

## మంత్రి సీతక్క ప్రకటించిన 10,000 నష్టపరిహారం ఏమైంది

**రాజేందర్ గౌడ్ సమాధానం చెప్పాలి మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దన్నపునేని కిరణ్ డిమాండ్**

**ఏటూరునాగారం ఏప్రిల్ 05: జైభీమ్ న్యూస్**





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా, రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని బి.ఆర్.ఎస్ నాయకులు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దన్నపునేని కిరణ్ మండిపడ్డారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ బి.ఆర్.ఎస్ నాయకులపై విమర్శలు చేయడం మానుకుని, క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు.గత సంవత్సరం కురిసిన వడగళ్ల వానలకు నియోజకవర్గ రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ఆ సమయంలో స్వయంగా మంత్రి సీతక్క పర్యటించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 10,000 రూపాయల చొప్పున నష్టపరిహారం అందిస్తామని బహిరంగంగా ప్రకటించారు. మరి ఆ ప్రకటించి ఇన్ని రోజులైనా, రైతులకు ఒక్క రూపాయి కూడా ఎందుకు అందలేదు రాజేందర్ గౌడ్ దీనికి ఏం సమాధానం చెబుతారు అని కిరణ్ నిలదీశారు. రైతులకు రావాల్సిన నష్టపరిహారం గురించి అడిగితే తప్పుడు ప్రచారాలని ముద్ర వేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కేవలం పేపర్లలో ఫోటోల కోసం తాపత్రయ పడుతున్నది కాంగ్రెస్ నాయకులేనని, రైతుల కడుపు మంటను గుర్తించకుండా విర్రవీగడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా మంత్రి ఇచ్చిన హామీ మేరకు వడగళ్ల వాన నష్టపరిహారం ?10,000 వెంటనే విడుదల చేయించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటామని దన్నపునేని కిరణ్ హెచ్చరించారు.

## కేంద్రీయ విద్యాలయంలో 2-10 తరగతుల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల






**మహబూబాబాద్, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు సంబంధించి పాఠశాల యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు అవసరమైన పత్రాలతో స్కూల్లో అందించే దరఖాస్తు ఫారం ద్వారా ఆఫ్లైన్లో అప్లై చేసుకోవాలని అధికారులు తెలిపారు. పాఠశాల వెల్లడించిన వివరాల ప్రకారం 2వ తరగతిలో 9, 3వ తరగతిలో 2, 4వ తరగతిలో 5, 5వ తరగతిలో 6, 6వ తరగతిలో 2, 7వ తరగతిలో 7, 9వ తరగతిలో 3, 10వ తరగతిలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 8వ తరగతిలో ఎలాంటి సీట్లు లేవని తెలిపారు. మార్చి 31 నాటికి నిర్దేశించిన వయోపరిమితి ప్రకారం విద్యార్థులు అర్హత సాధించాలి. రిజర్వుడ్ కేటగిరీ విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. ఎంపిక విధానం ప్రకారం 2వ నుండి 8వ తరగతుల వరకు ప్రవేశ పరీక్ష ఉండదు. ప్రాధాన్యత కేటగిరీ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. దరఖాస్తులు ఎక్కువగా వచ్చిన సందర్భంలో లాటరీ విధానం అమలు చేస్తారు. 9వ తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించబడుతుంది. 10వ తరగతిలో సీట్లు మిగిలితే మాత్రమే ప్రవేశాలు చేపడతారు. దరఖాస్తుకు జనన ధృవీకరణ పత్రం, విద్యార్థి ఫోటో, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (అవసరమైతే), బ్లడ్ గ్రూప్ వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 2 నుండి 8 వరకు కొనసాగుతుందని, ఫలితాలను ఏప్రిల్ 13న ప్రకటిస్తామని పాఠశాల అధికారులు తెలిపారు. అన్ని పత్రాలను సక్రమంగా సమర్పించి, గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుకు ఉత్తమ విద్య అందించే అవకాశంగా దీనిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## మాదాపూర్లో దారుణఘటన

**వేగం మింగిన ప్రాణం - డీసీఎం ఢీకొట్టడంతో యువతి మృతి**

**హైద్రాబాద్, 05 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



నగరంలోని మాదాపూర్ ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం విషాదానికి దారితీసింది. నిర్లక్ష్యంగా, అధిక వేగంతో వచ్చిన డీసీఎం వాహనం స్కూటీపై ప్రయాణిస్తున్న దంపతులను ఢీకొట్టడంతో ఒక యువతి ప్రాణాలు కోల్పోయింది. అయేషా (22) మరియు ఆమె భర్త అబ్దుల్ బాసిత్ స్కూటీపై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన డీసీఎం వాహనం ఢీకొట్టింది. ప్రమాదం అనంతరం డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా ముందుకు తీసుకెళ్లడం మరింత ఆందోళన కలిగించింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి వాహనాన్ని అడ్డుకున్నారు. క్లీనర్ను పట్టుకుని పోలీసులకు అప్పగించగా, డ్రైవర్ మాత్రం పరారైనట్లు తెలిసింది. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అయేషా మృతి చెందింది. అబ్దుల్ బాసిత్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టడంతో పాటు పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. నగరంలో పెరుగుతున్న నిర్లక్ష్య డ్రైవింగ్పై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## హోరేబు బాప్టిస్ట్ చర్చి బొల్లికుంటలో ఘనంగా జరిగిన యేసుక్రీస్తు పునరుత్థాన ఈస్టర్ ఆరాధన



**ఖిల వరంగల్ : (జై భీమ్ న్యూస్)**

యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి సర్వమానవాళి రక్షణ కొరకు సిలువలో మరణించి మూడవ దినమున సమాధిని చీల్చుకొని మరణపు ముల్లు విరచి మృత్యుంజడయ్ తిరిగి లేచాడని ఆయన మరల రెండవ రాకడ రాబోతున్నాడని ఈ సత్య సువార్త సర్వలోకానికి ప్రకటించాలని పాస్టర్. యాసారపు మధుప్రణయ్ బోధించారు దీనిలో సంఘ అధ్యక్షులు పసునూరి నవీన్, ఉపాధ్యక్షులు పసునూరి టోనీ, కార్యదర్శి కందిక సమ్మయ్య, సహాయ కార్యదర్శి సదువాలా క్రాంతి, కోశాధికారి సదువాలా సుదర్శన్, సహాయ కోశాధికారి, పసునూరి రాజు, కన్వీనర్ పసునూరి రాజు, మాజీ అధ్యక్షులు పసునూరి శ్రవణ్, యూత్ ప్రెసిడెంట్ పసునూరి ఇంద్రనీల్ , యూత్ సెక్రటరీ పసునూరి అఖిల్, యూత్ ట్రెజరర్ కందిక మహోదయ్, స్త్రీల సమాజం, సండేస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ధర్మ సేవలో మరో అడుగు

**జక్కు మధు కృష్ణకు ఈసీ సభ్యత్వం**
**హనుమకొండలో అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఎన్నికలు**
**ఏకగ్రీవంగా ఈసీ సభ్యునిగా ఎన్నికైన జక్కు మధు కృష్ణ**

**హన్మకొండ, ఏప్రిల్ 05, 2026 (జై భీమ్ న్యూస్)**





అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీవీపి) హనుమకొండ జిల్లా యూనిట్లో జరిగిన ఎన్నికల్లో జక్కు మధు కృష్ణ ఏకగ్రీవంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సభ సభ్యులు, భక్తులు, నాయకులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప స్వామి సేవలో నిబద్ధతతో పనిచేస్తూ, ధర్మ ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న జక్కు మధు కృష్ణను ఈ బాధ్యతకు ఎంపిక చేయడం పట్ల సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు, భక్తుల మధ్య ఐక్యత పెంపొందించడంలో చేసిన కృషి విశేషమని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ఇతర అభ్యర్థులు లేకపోవడంతో సభ సభ్యుల సమ్మతితో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవిష్యత్తులో అయ్యప్ప స్వామి భక్తుల సంక్షేమం, ధర్మ ప్రచారం మరింత విస్తృతంగా కొనసాగించేందుకు ఆయన కృషి చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జక్కు మధు కృష్ణ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభకు చెందిన పలువురు ప్రముఖులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా ఎన్నికైన జక్కు మధు కధు కృష్ణకు అభినందనలు తెలియజేశారు.

## అయినవోలులో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

అయినవోలు మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు నాయకులు ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి, సమాన హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు.నాయకులు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**





హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో విశిష్ట పాత్ర పోషించిన మహనీయుడని కొనియాడారు. సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దళిత వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల వల్లనే తాను దళిత బిడ్డగా పార్లమెంట్ స్థాయికి ఎదగగలిగానని పేర్కొన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజం మరింత చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యా రంగంలో ప్రభుత్వ, కార్పొరేట్ పాఠశాలల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, దళిత మేధావులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఎస్సీ వర్గాలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వచ్చే ఏడాదిలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?..

**తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. "పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, 'బిహార్ సిద్ధాంతాలకు' తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో ప్రక్రియ ప్రారంభించింది. తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహరాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. "అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది" అని ఆమె అన్నారు. భగవద్గీతలో ఉన్న నీతి ప్రకారం యుద్ధం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తారని, పార్టీ నిర్మాణంలో టీడీపీ చాలా బలంగా ఉంటుందని ప్రశంసించడం గమనార్హం.

## స్వాతంత్ర్య సమరయోధుడు, దళితుల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్ - ఎర్రబెల్లి స్వర్ణ




**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**

బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా గాంధీ భవన్ హైదరాబాద్ లో ఆయన చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ గారు తన జీవితాంతం అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని, కేంద్ర మంత్రిగా పలు శాఖల్లో సేవలందించి దేశ అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ రావు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్‌కు కొత్త నిబంధన

**ఇకపై ఆ టెస్ట్ తప్పనిసరి!**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియను కఠినతరం చేయనున్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర రవాణా శాఖ ఈ మేరకు కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇకపై లెర్నర్స్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) కోసం దరఖాస్తు చేసుకునే ముందే అభ్యర్థులు తప్పనిసరిగా రోడ్డు భద్రతపై ఆన్‌లైన్ అవగాహన పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న రెండంచెల విధానం (ఎల్ఎల్ఆర్, ఫైనల్ టెస్ట్) ఇకపై మూడంచెలుగా మారనుంది. ఇందులో భాగంగా, అభ్యర్థి మొదట ఆన్‌లైన్ రోడ్డు భద్రతా శిక్షణా కోర్సును పూర్తిచేయాలి. ఈ విధానంపై అధ్యయనానికి ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేశామని, ఏప్రిల్ నెలాఖరు నాటికి నివేదిక రాగానే దీన్ని తప్పనిసరి చేస్తామని రవాణా శాఖ జాయింట్ కమిషనర్ ఎం. చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ ఆన్‌లైన్ శిక్షణ మొత్తం 3 గంటల నిడివితో, ఆరు మాడ్యూల్స్‌గా ఉంటుంది. ఇందులో వీడియో పాఠాలు, ట్రాఫిక్ నిబంధనలు, సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పిస్తారు. అద్దాల సరైన వినియోగం, సురక్షితంగా ఓవర్‌టేకింగ్ చేయడం వంటి అంశాలతో పాటు, వాస్తవ ప్రమాదాల వీడియోలను చూపిస్తూ డ్రైవర్లు చేసే పొరపాట్లను వివరిస్తారు. అభ్యర్థులు ఇంటి నుంచే కెమెరా ఉన్న కంప్యూటర్ ద్వారా లేదా గుర్తింపు పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో ఈ పరీక్ష రాయవచ్చు. ఈ ఆన్‌లైన్ కోర్సు పూర్తి చేసిన వారికి ఒక యూనిక్ సర్టిఫికేట్ నంబర్ జారీ చేస్తారు. ఆ నంబర్‌తో మాత్రమే ఎల్ఎల్ఆర్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలవుతుంది. ఈ విధానం ద్వారా బాధ్యతాయుతమైన డ్రైవర్లను తయారు చేయవచ్చని, రవాణా కార్యాలయాల్లో దళారీల ప్రమేయాన్ని తగ్గించి పారదర్శకత పెంచవచ్చని అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఏటా సుమారు 1.7 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులకు ప్రాధాన్యత ఏర్పడింది.

## తిరుమల కొండపై భక్తుల రద్దీ...

**శిలాతోరణం వరకు క్యూలైన్లు**

**తిరుమల, జై భీమ్ న్యూస్**



తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం నాడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు బారులు తీరాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ విడుదల చేసిన వివరాల ప్రకారం, నిన్న శనివారం (ఏప్రిల్ 4) ఒక్కరోజే 80,841 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 33,559 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.45 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తూ, క్యూలైన్లలోని వారికి తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## హైదరాబాద్‌లో ఘోరం..

**స్కూటీని ఢీకొట్టి కిలోమీటర్ ఈడ్చుకెళ్లిన డీసీఎం.. మహిళ మృతి**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ ఐటీ హబ్ మాదాపూర్‌లో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ డీసీఎం వాహనం స్కూటీపై వెళుతున్న దంపతులను వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో స్కూటీ వెనుక కూర్చున్న మహిళ వాహనం కింద చిక్కుకోగా, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా దాదాపు కిలోమీటర్ దూరం ఈడ్చుకెళ్లాడు. ఈ దుర్ఘటనలో హనియా ఆయేషా (22) అనే యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త అబ్దుల్ బాసిత్ (26) తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం కేరళకు చెందిన ఈ దంపతులు నగరంలోని మలబార్ గోల్డ్ స్టోర్‌లో పనిచేస్తున్నారు. శనివారం రాత్రి కూకట్‌పల్లిలో సినిమా చూసి తిరిగి మహేశ్వరంలోని తమ ఇంటికి వెళ్తుండగా మైండ్‌స్పేస్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. డీసీఎం ఢీకొన్న వేగానికి అబ్దుల్ బాసిత్ రోడ్డు పక్కన పడిపోగా, ఆయేషా స్కూటీతో పాటు డీసీఎం కింద చిక్కుకుంది. వాహనం కింద నుంచి మంటలు, అరుపులు వస్తున్నా డ్రైవర్ వాహనాన్ని ఆపలేదు. ఇది గమనించిన స్థానికులు, ఇతర వాహనదారులు డీసీఎంను వెంబడించి అడ్డుకున్నారు. వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారవ్వగా, క్లీనర్‌ను పట్టుకున్న జనం దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయేషా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అబ్దుల్ బాసిత్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఉన్న ఈ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి

**అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ**



**భద్రాచలం, జై భీమ్ న్యూస్**

భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు


**శంకుస్థాపన చేసిన సీజేఐ**






**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని, న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# కందిపప్పు ఎక్కువగా తింటున్నారా..?



మన రోజువారీ ఆహారంలో కందిపప్పు ముఖ్యమైన భాగం. కానీ ఇటీవల కల్తీ సమస్య పెరుగుతోంది. కేసరి పప్పు అనే విషపూరిత పదార్థాన్ని దీనిలో కలుపుతున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది అంటున్నారు. మన ఆహారంలో ప్రోటీన్ ప్రధానమైన మూలకం. దానిని అందించేవాటిలో పప్పులు ముఖ్యమైనవి. అందులోను కందిపప్పు మన భారతీయ ఆహారంలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ముఖ్యంగా సాంబార్, పప్పు కూరలు తయారీలో కందిపప్పును విరివిగా ఉపయోగిస్తారు. కానీ ప్రస్తుతం దీనిలో కల్తీ ఎక్కువవుతోందనే సమాచారం ఆందోళన కలిగిస్తోంది. కేసరి పప్పు అనే రసాయనాలతో కలిపిన విషపూరిత పప్పును కల్తీ చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమని, దీని వల్ల తీవ్రమైన నరాల సమస్యలు, క్యాన్సర్ వంటి జబ్బులు వస్తాయని సూచిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పరిశోధనల్లో మార్కెట్లో లభిస్తున్న కందిపప్పులో కేసరి పప్పును కలుపుతున్నట్లు గుర్తించారు. ఈ కేసరి పప్పు అసలు తినదగినది కాదు. ఇది కలుపు మొక్కల ద్వారా పెరిగే విషపూరిత పదార్థం. దీన్ని తినడం వల్ల ముఖ్యంగా నరాల వ్యవస్థ దెబ్బతింటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఎక్కువగా తింటే కాళ్లు, చేతులు నెమ్మదిగా పని చేయకపోవడం, నడవలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి. దీన్ని లాథిరిజం అని అంటారు. దీని ప్రభావం శాశ్వతంగా ఉండే ప్రమాదం ఉంది. అంతేకాకుండా వ్యాపారులు ఈ కల్తీని గుర్తించకుండా ఉండేందుకు టార్ట్రాజిన్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తున్నారు. ఇది ఒక రకమైన ఆహార రంగు పదార్థం. దీని వల్ల క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని ప్రభావం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. కేసరి పప్పు కందిపప్పును పోలి ఉంటుంది. అయితే దీని ఆకారం కొద్దిగా చతురస్రాకారంలో ఉంటుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ధరలో లభించే ఈ పప్పును అసలు కందిపప్పులో కలిపి అమ్ముతున్నారు. దీని వల్ల సామాన్య వినియోగదారులకు అసలు పప్పు, కల్తీ పప్పు మధ్య తేడా గుర్తించడం కష్టం అవుతోంది. ఇంట్లోనే ఈ పప్పులో కల్తీ ఉందో లేదో సులభంగా పరీక్షించుకోవచ్చు. దాని కోసం 10 గ్రాముల పప్పులో 25 మి.లీ నీరు పోసి, 5 మి.లీ హైడ్రోక్లోరిక్ ఆమ్లం వేసి చిన్న మంటపై వేడి చేయాలి. ఈ ప్రక్రియలో నీటి రంగు మారితే ఆ పప్పులో కల్తీ ఉందని అర్థం. అదనంగా సహజమైన కందిపప్పు నునుపుగా, గుండ్రంగా ఉంటుంది. అయితే కల్తీ కేసరి పప్పు త్రికోణాకారంలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజు మనం తినే ఆహార పదార్థాలు మానవ ఆరోగ్యానికి ముప్పు కలిగించకూడదు. కాబట్టి నాణ్యమైన పప్పును మాత్రమే కొనుగోలు చేయాలి. గుర్తింపు పొందిన బ్రాండ్‌లను ఉపయోగించడం ఉత్తమం. మార్కెట్లో తక్కువ ధరకు లభించే నాణ్యత లేని పప్పులను కొనడం మానుకోవాలి.

# పుచ్చకాయలోని తెల్లని భాగం పొరబాటున ఎప్పుడైనా తినేశారా?

చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. వేసవిలో ప్రకృతి ప్రసాధించిన అద్భుత వరం పుచ్చకాయ. పండ్ల రారాజు మామిడి, లిచీ, పుచ్చకాయ వంటి అన్ని రకాల పండ్లు ఈ కాలంలో అధికంగా వస్తాయి. ముఖ్యంగా వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించడంలో పుచ్చకాయకు మించిన ప్రత్యామ్నయం మరొకటి లేదు. అయితే మనలో చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. ఇందులో సిట్రులైన్ అనే ఒక రకమైన అనావశ్యక అమైనో ఆమ్లం ఉంటుంది. పుచ్చకాయలోని తెల్లని భాగం తినడం వల్ల శరీరంలో దీని స్థాయి పెరుగుతుంది. సిట్రులిన్ మన రక్త నాళాలను విస్తరిస్తుంది. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం సిట్రులైన్ కండరాలకు ఆక్సిజన్ అందిస్తుంది. ఫలితంగా పనితీరు పెరుగుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ హైపర్‌టెన్షన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. పుచ్చకాయలోని తెలుపు, ఇతర భాగాలు పెద్దలలో అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయనే సంగతి తెలిసిన విషయమే. ఫైబర్ ప్రేగు కదలికలకు సహాయపడుతుంది. పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు త్వరగా కడుపు నింపుతాయి. ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.



# డయాబెటిస్‌తో బాధపడుతున్నారా?




డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఈ రోజుల్లో హై బ్లడ్ షుగర్ లేదా డయాబెటిస్ సమస్య చాలా మంది వ్యక్తులలో సాధారణంగా కనిపిస్తోంది. ఈ వ్యాధికి పూర్తి స్థాయి నివారణ లేనప్పటికీ దీనిని నియంత్రణలో ఉంచడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి ప్రజలు అనేక రకాల ఇంటి చిట్కాలను పాటిస్తారు. మందులను ఉపయోగిస్తారు. అయితే, ఉల్లిపాయలు తినడం కూడా డయాబెటిస్ రోగులకు చాలా మేలు చేస్తుందని తెలుసుకోవడం ఆసక్తికరం. ఉల్లిపాయల్లో ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఉల్లిపాయలను వంటలో వేసుకుని తినవచ్చు. కానీ పచ్చి ఉల్లిపాయలు తినడం ఇంకా ఎక్కువ ప్రయోజనకరం. ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ గుణం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని తినడం వల్ల శరీరం గ్లూకోజ్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచవచ్చు. ఉల్లిపాయల గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మంచివి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచవు. అందుకే పచ్చి ఉల్లిపాయలను నిరభ్యంతరంగా తినవచ్చు. డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఉల్లిపాయల్లోని సల్ఫర్ సమ్మేళనాలు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో, బరువు తగ్గడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ రోగులకు బరువును నియంత్రణలో ఉంచడం చాలా ముఖ్యం. ఉల్లిపాయలను కూరల్లో కలిపి తినవచ్చు లేదా సలాడ్‌గా కూడా సేవించవచ్చు. డయాబెటిస్ రోగులకు ఉల్లిపాయలు ఒక సహజమైన, సులభమైన ఆహార ఎంపిక. దీనిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంతో పాటు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని డైట్‌లో చేర్చే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ముఖ్యంగా డయాబెటిస్‌తో ఇబ్బంది పడేవారు వైద్యులను సంప్రదించాలి.

## ఈ పండ్లు తింటే జీవితంలో గుండె జబ్బులు రావ్..




నేటి కాలంలో ఆరోగ్యంగా ఉండటం పెను సవాలే. మారిన జీవన శైలి, అనారోగ్యకరమైన ఆహారం ఆరోగ్య సమస్యలను పెంచుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరినీ హడలెత్తిస్తున్న ప్రధాన సమస్య గుండె సమస్యలు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దీని బారిన పడుతున్నారు. నేటి కాలంలో గుండె జబ్బులు పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరినీ ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది యువకులు, చిన్న పిల్లలు గుండెపోటుతో మృతి చెందారు. దీనికంతటికీ కారణం మనం తినే ఆహారాలు, మన తప్పుడు దిన చర్యలే కారణం అంటున్నారు నిపుణులు. అందువల్ల, గుండె జబ్బులను ఎలా నివారించాలో నిపుణులు కొన్ని సలహాలు ఇస్తున్నారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదం చేసే 5 రకాల పండ్లు ఇవే. బ్లూబెర్రీస్‌లో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. రక్తపోటును తగ్గిస్తుంది. యాపిల్స్ ఫైబర్ కు మంచి మూలం. గుండెకు మేలు చేసే ఆమ్లాలు ఇందులో అధికంగా ఉంటాయి. పెక్టిన్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను సక్రమంగా ఉంచుతుంది. ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దానిమ్మ గుండె ఆరోగ్యానికి మేలు చేసే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. దీన్ని తినడం రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. గుండె సామర్థ్యం పెరుగుతుంది. రక్తపోటు, పిత్త సమతుల్యతను కాపాడుకోవడం సాధ్యమవుతుంది.అవకాడోలు గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటాయి. ఇందులో పొటాషియం, విటమిన్ కె అధికంగా ఉంటాయి. ఇందులో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడో జీర్ణక్రియ, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నారింజలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది.

## ఈ సమస్యలు ఉన్నవారు ఖర్జూర పండ్లు తినకూడదు..!



ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు తొలగిపోతాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో ఖర్జూరాన్ని చేర్చుకోవాలని సలహా ఇస్తారు. నిపుణుల ప్రకారం.. సరైన మోతాదులో సరైన విధానంలో ఈ డ్రై ఫ్రూట్‌ను ఆహార ప్రణాళికలో చేర్చుకుంటే మొత్తం ఆరోగ్యం చాలా వరకు మెరుగుపడుతుంది. అయితే, ఖర్జూరం తినడం వల్ల కొందరి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం కూడా పడవచ్చు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ఈ వారు ఖర్జూరాన్ని ఆహారంలో తీసుకోకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. అలాగే, అధిక మోతాదులో ఖర్జూరం తీసుకోవడం వల్ల మీ బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఊబకాయం నుండి విముక్తి పొందాలనుకుంటే ఖర్జూరం తినడం మానుకోవడం మంచిది. డయేరియా సమస్యతో బాధపడుతున్న రోగులు కూడా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకుండా ఉండాలి. ఖర్జూరంలో ఉండే కొన్ని పదార్థాలు డయేరియా సమస్యను మరింత పెంచే పని చేస్తాయి. అంతేకాకుండా అధిక మోతాదులో ఖర్జూరం తినడం వల్ల మలబద్ధకం సమస్య కూడా పెరగవచ్చు. గర్భం దాల్చిన సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఇలాంటి పరిస్థితిలో గర్భిణీ స్త్రీలు కూడా ఎక్కువగా ఖర్జూరం తినకూడదు. వైద్యుడి సలహా లేకుండా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకపోవడమే మంచిది. అంతేకాకుండా ఖర్జూరం తినడం వల్ల అలర్జీ ఉంటే ఈ డ్రై ఫ్రూట్‌ను మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే కొన్ని పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. దీన్ని సమతుల్యంగా తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరంగా చూద్దాం!

## రాత్రి భోజనంలో అన్నం తింటున్నారా?



దాదాపు ప్రతి ఇంటిలోనూ అన్నం ప్రధాన ఆహారం. చాలా మంది మధ్యాహ్నం, రాత్రి భోజనానికి అన్నం తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రిపూట అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదా? అనే సందేహం పలువురికి ఉంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బియ్యం మన శరీరానికి శక్తిని, అవసరమైన పోషకాలను అందిస్తున్నప్పటికీ రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. బియ్యంలో సాధారణంగా కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. అయితే రాత్రిపూట మన శారీరక శ్రమ చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి, కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు పేరుకుపోతాయి. అంతేకాకుండా నిద్రలో శరీర జీవక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అదనపు కేలరీలను బర్న్ చేయడం కష్టమవుతుంది. ఇది కాలక్రమేణా బరువు పెరగడానికి దారితీస్తుంది. తెల్ల బియ్యం అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ముఖ్యంగా మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి రాత్రి భోజనంలో అన్నం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. కాలక్రమేణా ఇది టైప్ 2 డయాబెటిస్, ఇతర జీవక్రియ రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, మంచి ఆహారాన్ని ఎంచుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి మంచి మార్గం. చాలా మందికి రాత్రి భోజనంలో అన్నం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అంతేకాకుండా బియ్యంలోని కార్బోహైడ్రేట్లు జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో జీర్ణక్రియ సరిగా లేని వారికి, రాత్రి భోజనానికి అన్నం తినడం వల్ల ఆమ్లత్వం, ఆపాన వాయువు ఏర్పడతాయి. ఇది మీ నిద్రను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. బియ్యంలో నిద్రను ప్రోత్సహించే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉండటం వల్ల ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రాత్రిపూట క్రమం తప్పకుండా అన్నం తినడం వల్ల పొట్ట దగ్గర కొవ్వు పెరుగుతుంది. తెల్ల బియ్యంలో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో ఫైబర్ తక్కువగా ఉంటుంది. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల బొడ్డు చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. బియ్యం బదులుగా ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవచ్చు. రాత్రిపూట రోటీ లేదా చపాతీ, రాగి, కూరగాయల సూప్ వంటి ఆహారాలు తినడానికి ప్రయత్నించాలి.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem




# ప్రేమకు ఇన్సూరెన్స్..

**ఆసక్తి రేపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' ట్రైలర్**

'లవ్ టుడే' చిత్రంతో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' (హ×ఖ). విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తాజాగా విడుదల చేశారు. ప్రేమకు కూడా ఇన్సూరెన్స్ ఉంటే ఎలా ఉంటుందనే వినూత్నమైన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. 2040 నాటి భవిష్యత్ ప్రపంచంలో ఈ కథ నడుస్తుంది. ఎవరు ఎవరితో కలిస్తే బాగుంటుందో తేల్చేందుకు ఎస్.జె. సూర్య 'హ×ఖ' అనే ఒక యాప్‌ను సృష్టిస్తారు. ఈ యాప్ కారణంగా ప్రేమలో విఫలమైన ఓ యువకుడి (ప్రదీప్ రంగనాథన్) కథే ఈ సినిమా. సోషల్ మీడియా పిచ్చితో ఉండే 'ధీమా' పాత్రలో కృతి శెట్టి, ఆమెను ప్రేమించే 'వైబ్ వాసు'గా ప్రదీప్ కనిపించారు. ట్రైలర్‌లో ప్రదీప్ రంగనాథన్ తనదైన ఎనర్జిటిక్ నటనతో ఆకట్టుకున్నాడు. "ఇప్పుడు ఒక యాప్ ఒప్పుకోలేదని బ్రేకప్ చెప్తున్నారా?" అంటూ అతను చెప్పే డైలాగ్ నేటి తరం ప్రేమ సంబంధాలపై సెటైర్‌గా ఉంది. "ఒక హార్ట్ చేయగలిగేది ఏ యాప్ చేయలేదని ప్రూవ్ చేస్తా" అనే డైలాగ్‌తో సినిమా ఉద్దేశాన్ని తెలియజేశాడు. ప్రదీప్, కృతి శెట్టిల మధ్య కెమిస్ట్రీ కొత్తగా ఆకట్టుకుంది. దర్శకుడు విఘ్నేష్ శివన్ ఎంచుకున్న ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్, ఎస్.జె. సూర్య నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు తెలుస్తోంది. అనిరుధ్ రవిచందర్ అందించిన నేపథ్య సంగీతం, రవి వర్మన్ కెమెరా పనితనం ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. నయనతార, ఎస్ఎస్ లలిత్ కుమార్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 10న తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది.


# ప్రభాస్ 'ఫౌజీ' సినిమా సెట్స్ నుంచి ఫొటోలు లీక్.. షేర్ చేస్తే చర్యలు తప్పవన్న మేకర్స్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ఫౌజీ'. ఈ సినిమా సెట్స్ నుంచి ప్రభాస్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలు తాజాగా లీక్ అయ్యాయి. సోషల్ మీడియాలో ఈ ఫొటోలు వైరల్ కావడంతో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తీవ్రంగా స్పందించింది. వాటిని షేర్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరించింది. గత రెండు రోజులుగా 'ఫౌజీ' సెట్స్ నుంచి తీసినవంటూ ప్రభాస్ ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ఇప్పటివరకు గోప్యంగా ఉంచిన ఆయన లుక్ బయటకు వచ్చింది. ఈ లీకులపై చిత్ర బృందం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించింది. "ఫౌజీ సెట్స్ నుంచి లీకైన చిత్రాలను కొన్ని అకౌంట్స్ ప్రచారం చేస్తున్నాయి. ఇది గట్టి హెచ్చరిక. ఇలాంటి కంటెంట్‌పై ఫిర్యాదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని పోస్ట్‌లో పేర్కొంది. తద్వారా ఆ ఫొటోలు నిజమైనవేనని పరోక్షంగా ధ్రువీకరించింది. తాము ఎంతో జాగ్రత్తగా నిర్మిస్తున్న సినిమాటిక్ అనుభవాన్ని ఇలాంటి లీకులు దెబ్బతీస్తున్నాయని, థియేటర్లలో అద్భుతమైన అనుభూతిని అందించేందుకు కష్టపడుతున్నామని నిర్మాతలు తెలిపారు. లీకైన కంటెంట్‌ను ఎవరూ షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. గతంలోనూ ఈ సినిమా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలు బయటకు రావడం, అప్పుడు కూడా నిర్మాతలు హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. యుద్ధ నేపథ్యంలోని ఫిక్షనల్ హిస్టారికల్ లవ్‌స్టోరీగా 'ఫౌజీ' రూపుదిద్దుకుంటోంది. మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్ ఎస్మాయిల్ నటిస్తుండగా, జయప్రద, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రాజశేఖర్ ను చిన్నపిల్లాడిలా చూసుకుంటారు: శర్వానంద్

నటులు శర్వానంద్, డాక్టర్ రాజశేఖర్ మధ్య ఉన్న ఆప్యాయత, అనుబంధం మరోసారి బయటపడింది. ఇటీవల 'బైకర్' చిత్ర సక్సెస్ మీట్‌లో వీరిద్దరూ ఒకరిపై ఒకరు చేసుకున్న వ్యాఖ్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. రాజశేఖర్‌ను ఆయన భార్య జీవిత చూసుకునే విధానం చూస్తే తనకు జెలసీగా ఉంటుందని శర్వానంద్ అన్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని దసపల్లా హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ, "రాజశేఖర్ గారిని చూస్తుంటే అప్పుడప్పుడు నాకు చాలా జెలసీగా అనిపిస్తుంది. దానికి కారణం జీవిత గారు. ఆమె రాజశేఖర్ గారిని ఇప్పటికీ ఒక చిన్న బాబుని చూసుకున్నట్టు అంత అపురూపంగా చూసుకుంటారు," అని వ్యాఖ్యానించారు. శర్వానంద్ వ్యాఖ్యలకు రాజశేఖర్ కూడా అంతే ప్రేమగా స్పందించారు. 'బైకర్' షూటింగ్ సమయంలో శర్వానంద్ తనను సొంత తండ్రిలా చూసుకున్నాడని ఆయన తెలిపారు. ఇందాకే మా అమ్మాయిలతో గొడవపడి, నేను నా కొడుకు (శర్వానంద్) దగ్గరికి వెళ్ళిపోతానని బెదిరించాను అంటూ రాజశేఖర్ సరదాగా వ్యాఖ్యానించారు. మోటో-క్రాస్ డ్రామాగా తెరకెక్కిన 'బైకర్' సినిమాలో శర్వానంద్‌కు తండ్రి పాత్రలో రాజశేఖర్ నటించారు. సినిమాకు మంచి స్పందన రావడంతో చిత్ర యూనిట్ ఈ విజయోత్సవ సభను నిర్వహించింది.




# 'రణబాలి'లో.. జయమ్మగా రష్మిక..

**బర్త్‌డే వేళ అదిరిపోయే అప్‌డేట్!**

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ట్రీట్ ఇచ్చారు. ఆమె నటిస్తున్న పలు క్రేజీ ప్రాజెక్టుల నుంచి వరుస అప్‌డేట్లు వస్తుండగా, విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న 'రణబాలి' చిత్రం నుంచి వచ్చిన పోస్టర్, స్పెషల్ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పోషిస్తున్న 'జయమ్మ' పాత్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చిత్ర బృందం ఒక ప్రత్యేకమైన పోస్టర్, మేకింగ్ వీడియోను విడుదల చేసింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో 'రణబాలి' అనే భారీ పిరియాడిక్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత విజయ్, రష్మిక కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను అలరించడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' వంటి విభిన్నమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యన్, ఈసారి ఒక పవర్‌ఫుల్ పీరియాడిక్ కథతో రాబోతున్నారు. పుట్టినరోజున 'జయమ్మ'గా రష్మిక అప్‌డేట్ రావడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.